Regd No. H. NL. 18

విడిప్రతి 75 పైసలు

9-4-1982 శుక్రవారం

ప్రఖ్యాతిగాంచిన
'రేమాండ్స్'
సూటింగులకు

అథరైజ్డు డీలర్లు
మాడరన్ స్టోర్సు
ట్రంకురోడ్ - నెల్లూరు.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 53 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 14

Grams : XEROX
జెరాక్స్ (ఫోటోస్టేట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
దస్త్రావేజాలు, మార్కుల జాబితాలు
ప్రాంసరీనోట్లు, లైసెన్సులు, ప్లానులు,
రేడియో దయాగ్రాములకు కాపీలు
తీసియివ్వబడును.
Rtn. వి. సి. హరిబాబు,
రాధా థియేటర్ దగ్గర - నెల్లూరు
Phone : 3649

# మధ్యంతర ఎన్నికలుండవా?

మధ్యంతర ఎన్నికల మీమాంస కొనసాగుతూనేవుంది. ఈ విషయంలో ఖచ్చితమైన ప్రకటన రేపు (10 తేది) జరగవచ్చునని ఆశిస్తున్నారు.

మధ్యంతర ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర నాయకులు రెండు వర్గాలుగా చీలిపోయారు. అనుకూలంగా కొందరు, ప్రతికూలంగా కొందరు.

ముఖ్యమంత్రి, ఆయన వర్గీయులు మధ్యంతర ఎన్నికలను వ్యతిరేకిస్తున్నారు. అధిష్టానవర్గం తమవైఖరికి అనుకూలమైన ఆలోచనకు వచ్చినట్లు ముఖ్యమంత్రి వర్గీయులు చెప్తున్నారు. వీరు చెప్పేదాన్నిబట్టి అగ్రనాయకుల ఆలోచనలు ఈవిధంగా వున్నట్లు తెలుస్తున్నది.

కొత్త ముఖ్యమంత్రి పార్టీని సంఘటిత పరచి ఎన్నికలకు సిద్ధంచేసే వ్యవధి ఇవ్వకుండా వెంటనే మధ్యంతరఎన్నికలు జరపడం భావ్యంకాదనేది ఒక అభిప్రాయమట. మే, జూన్ నెలల్లో మంచినీటి ఎద్దడి తీవ్రంగావుంటుంది కాబట్టి, ఆ సమయంలో ఎన్నికలుపెడితే ఫలితం అధికారపార్టీకి వ్యతిరేకంగా వుంటుందనేది రెండవకారణం. మూడవది

> **హైదరాబాదు వర్తమానం**

ఎన్టీఆర్ పార్టీ, ఈ వేడిలో అయితే ప్రజలు ఆ పార్టీకి పోర్లబడవచ్చునని, కొంత వ్యవధివుంటే ఆ పార్టీమీద మోజు తగ్గిపోవచ్చుననేది మూడవ అభిప్రాయం, అగ్రనాయకులు ఈ అభిప్రాయాలను పరిశీలిస్తున్నారని, ఇవి సహేతుకమైన కారణాలు కాబట్టి వారి నిర్ణయం మధ్యంతర ఎన్నికలకు వ్యతిరేకంగా వుండవచ్చునని ముఖ్యమంత్రి వర్గీయులమాట.

ఎన్టీఆర్ పార్టీ నిర్మాణంజరగకముందే ఎన్నికలు నిర్వహించడం అధికార పార్టీకి లాభదాయకమని, ఎన్నికలకు ఇదే అనుకూలసమయమని కొందరు దృఢంగా అభిప్రాయ పడుతున్నట్లుంది. ఈవిధంగా అభిప్రాయపడేవారిలో రెవిన్యూ మంత్రి జనార్ధనరెడ్డిగారొకరని అంటున్నారు.

అటుఇటుగాని తటస్థులు తమకేమీ అర్థంకావడం లేదంటున్నారు.

చివరకు తమ వైఖరినే అధిష్టానవర్గం సమర్థించవచ్చునని ముఖ్యమంత్రి వర్గం గట్టిగా ఆశిస్తున్నది.

* * *

మధ్యంతర ఎన్నికలు లేకుంటే, మంత్రివర్గ విస్తరణ వుండవచ్చునని కొందరు ఇం. కాం. శాసనసభ్యులు ఆశిస్తున్నారు. ఇం. కాం. కు ఇటువంటి గొడవ ఎప్పుడూ ఏదోఒకటి వుండాలి గదా!

మధ్యంతర ఎన్నికల ఆలోచన విరమింపబడినప్పుడు, సహజంగా మంత్రివర్గ విస్తరణ వుండితీరాలి. మంత్రివర్గంలో కొన్ని జిల్లాలకు అసలు ప్రాతినిధ్యమేలేదు. అదీగాక ముఖ్యమంత్రి తన వర్గీయులనేవారికి కొందరికి మంత్రిత్వాలివ్వలేక పోయాడు. అదికూడాకాక, వెంకట్రామ్‌గారు తన ముఖ్యమంత్రిత్వ భవన పునాదులను బలపరచుకోవలసిన అవసరం వుంది. అందువల్ల ముఖ్యమంత్రి తన మంత్రివర్గాన్ని విస్తరించుకుంటారని చాలమంది ఎదురు చూస్తున్నారు.

—కొరవ 4వ పేజీలో

> ## "ఇందిరమ్మకు అత్తల ఓట్లే!"
>
> ఇంతవరకు ఆడవాళ్లఓట్లు అమ్మ గుత్తసొత్తుగావుంటున్నాయి. ఈసారి ఎన్నికలలో స్త్రీల ఓట్లలో ఇందిరా గాంధీకి అత్తలవి మాత్రమే రాబోతాయి అన్నాడు ఒక వ్యాఖ్యాత. అతని వివరణ ఇదీ: ఆడవాళ్ల ఓట్లలో కొంతశాతం ఎన్టీఆర్ కొట్టుకపోతాడు. కోడలు మేనకను ఇంట్లోనుండి తరిమిన కోపంతో కోడళ్ల ఓట్లన్నీ ఆమెకు వ్యతిరేక మవుతాయి. ఇక మిగిలింది అత్తల ఓట్లేనంటాడతను. బాగుందిగదూ చమత్కారం!

# నెల్లూరు జిల్లాలో 'తెలుగుదేశం'కు బోణీలు!

ఎన్. టి. రామారావుపార్టీ "తెలుగుదేశం" ప్రజల్లో కొంత కలకలాన్నే కల్గించింది; ఆపార్టీస్థాపన నామకరణాది విషయాలు దావానలంవలె పల్లెలకుకూడా వ్యాపించాయి; ఇదివరకు ఇందిరాగాంధీ నామస్మరణం ఎట్లావుండినదో ఈనాడు ఎన్టీ ఆర్ పేరు అట్లా మ్రోగిపోతున్నది. దీనిప్రభావం ఓట్లమీద ఎట్లా వుండబోతుందో, దీని పలుకుబడి ఎంతవరకు వుండబోతుందో మరికొన్నిరోజులు గడిస్తేగాని చెప్పలేము.

కాని రామారావు పార్టీకుండే పెద్ద ప్రతిబంధకం-అది అవకాశవాదులకు, ఇందిరాకాంగ్రెస్ ఆశలు, అవకాశాలులేనివారికి నిలయంకాబోతుంది. అవినీతిపరులకు అది ఆశ్రయం కాబోతుంది. పార్టీనాయకత్వం మొదటనే నాదెండ్ల భాస్కరరావు చేతికి పోవడం, దాంట్లో చేరుతున్నవారంతా రాజకీయ "అనాథలు" కావడం చేరబోయేవారు నిరాశ్రయులుకావడం- ఇందుకు నిదర్శనం. ఎన్టీ ఆర్ పార్టీ నిజస్వరూపాన్ని బట్టబయలుచేయడంలో ఇందిరాకాంగ్రెస్ పూర్తిగా కృతకృత్యం కాగలిగితే "తెలుగుదేశం" వుప్పెనను కొంతవరకు అరికట్టవచ్చు. కాని అటువంటి స్థితిలో ఇందిరా కాంగ్రెస్‌పార్టీ వుందా?

అది పోనీండి. నెల్లూరుజిల్లాకు సంబంధించినంతవరకు 'తెలుగుదేశం'కు మొదటి బోణీ బెజవాడ పాపిరెడ్డిగారిదే. సుదీర్ఘమైన రాజకీయచరిత్ర, సమున్నతస్థానం కలిగిన పాపిరెడ్డి ఇంకా రూపురేఖలుకూడా దిద్దుకోనని, ఆ కొత్తపార్టీలో అమాంతం దూకాడంటే, అందులో తనకు ఎదురులేని స్థానం వుంటుందని, పెద్దరికం లభిస్తుందని, ఎన్నికలలో టిక్కెట్‌కు అనుమానం లేకుండా వుంటుందని, ఎన్టీఆర్ సినిమా గ్లామర్ సహాయకారిగా వుంటుందనే అంచనాలతోననే అనుకోవాలి. పాపిరెడ్డిగారికి ఇటీవలిసంవత్సరాలలో రాజకీయాలలో స్థానమే లేకుండాపోయింది. లోక్‌దళ్ విఫలమైంది, ఇందిరా కాంగ్రెస్‌లో అనుకూలత కనబడలేదు. అటువంటి పరిస్థితుల్లో ఆవిర్భవించిన 'తెలుగుదేశం' ఆయనకు ఒక వరప్రసాదంగా తోచివుంటుంది; అందువల్లనే ఆయన ముందువెనుకలు ఆలోచించకుండా అందులో ప్రవేశించాడు. రాజకీయాలలో ఆదర్శాలకు స్థానంలేనపుడు మిగిలిందిఅవకాశమేగదా!

ఉదయగిరి, కావలి మాజీ శాసనసభ్యులు పి. చెంచురామయ్య, జి. సుబ్బులునాయుడు, రాపూరు సమితి మాజీ అధ్యక్షుడు ఎం. ఆదినారాయణరెడ్డిగారలుకూడా "తెలుగుదేశం"లో చేరారు. వీరూ ఇటీవల సంవత్సరాలలో వెల్లని

—కొరవ 4వ పేజీలో

> ## జనార్ధనరెడ్డి అనుయాయుడు నాగారెడ్డి చేరిక ఆశ్చర్యకరం!

*
15-4-82 తేది
సాయంకాలం
7-30 గంటలకు
*
రెవిన్యూ మంత్రి
శ్రీ జనార్ధనరెడ్డి
ప్రారంభోత్సవం
చేస్తారు

కె. ఆర్. ప్రింటర్స్
ప్రింటింగ్‌లో
క్రొత్త
ప్రమాణం
దండువారివీధి (టౌనుహాలు ఎదురువీధి) నెల్లూరు ఫోన్: 5054 PP

# తెలుగుదేశం బోణీలు

(మొదటి పేజీ తరువాయి)

కానక్కై. నిష్ప్రహ నిర్వేదాలతో మునిగి వున్నవారే. రాజకీయాంధకారంలో వున్న వీరికి కొత్తపార్టీ ఒక ఆశాకిరణంగా తోచి వుంటుంది. వీరిలో కనీసం యుద్ధపు కరుడుగట్టిన జనం వర్గీయులు. అనం వారు చేరకుండా వీరు చేరడమనేది ఆశ్చర్యాన్నే కాదు, సహజంగా అనుమానాన్ని కూడా కల్గిస్తుంది. వీరు అనంవారికి విడాకులిచ్చి చేరినట్లా? లేక, వారి అనుమతితోనే ప్రవేశించినట్లా? - ఈప్రశ్నలు మావికావు, పులిలాటపు రాజకీయవాదులు అడుగుతున్నవి!

కొత్తపార్టీలో సంభ్రమాశ్చర్యాలు కలిగించే మరోవేదిక నాగారెడ్డి హరిశ్చంద్రారెడ్డిది. దాదాపు ముప్ఫయ్యేళ్ళ కాంగ్రెస్ అనుబంధంగల్గినవ్యక్తి హరిశ్చంద్రారెడ్డి. అనంవారి అధికార ప్రాభవంలో ఒక వెలుగు వెలిగినవ్యక్తి హరిశ్చంద్రారెడ్డి. అనంవారితో విభేదించిన తర్వాత ఎల్. ఎం. పి. లో అనాటి అనంవారి అనుయాయుడుగా వుండిన పి. వి. శేషారెడ్డి ప్రతిఘటనకు గురియైనవ్యక్తి హరిశ్చంద్రారెడ్డి. ఆపిమ్మట 1980 లో రెవిన్యూమంత్రి జనార్దనరెడ్డి శిబిరం పుచ్చుకొని, శేషారెడ్డితో కూడా సయోధ్యతగా వుంటూ పార్లమెంటు ఎన్నికల నుంచి మొన్నటినిన్న మొన్నటి సహకార ఎన్నికల వరకుఅన్ని ఎన్నికల్లో జనార్దనరెడ్డిపక్షంగా పనిచేసినవ్యక్తి హరిశ్చంద్రారెడ్డి. అటువంటి హరిశ్చంద్రారెడ్డి అకస్మాత్తుగా ఎన్టీఆర్ జిందాబాద్ అంటున్నాడంటే ఆశ్చర్యంగాక మరేమవుతుంది?

"ఎం ఎల్. ఎ. చేత ఎంతకాలం మొట్టికాయలు తినమంటారు?" అన్నాడు ఆవేదనగా హరిశ్చంద్రారెడ్డి. "జనార్దన రెడ్డి నాయకత్వాన్ని శిరసావహించి, విశ్వాసపాత్రంగావున్నా, ప్రజలకు ఒక చిన్నపని కూడా చేయలేకున్నాను. ఏ అధికారివద్దకు పోయినా, ఏ ఉద్యోగిని చూచినా ఎంత చిన్నపనైనా, ఎంత న్యాయమైన పనైనా ఎం. ఎల్. ఎ. చేత ఒక్కమాట చెప్పించండి అంటున్నారు. ఈ దౌర్భాగ్యస్థితి ఏమిటి?" అంటాడు హరిశ్చంద్రారెడ్డి. తన శ్రేయోభిలాషులంతా తనను ఒత్తిడి చేశారని, వారంరోజులు మథనపడి చివరకు కొత్తపార్టీలో చేరానని హరిశ్చంద్రారెడ్డి చెప్పాడు.

అనంవారి తెలిసిన తత్వంతో జనార్దనరెడ్డి అనుయాయుల తెలియని తత్వంతో తనకు రాజకీయ భవిష్యత్తు లేదనే దృఢనిశ్చయంతోనే హరిశ్చంద్రారెడ్డి కొత్తపార్టీలో చేరివుంటాడు. కాని నెల్లూరుతాలూకాలో జనార్దనరెడ్డి అభిమానులు అంతరంగికంగా అనుభవిస్తున్న క్షోభను హరిశ్చంద్రారెడ్డి ఆవేదన ప్రతిబింబిస్తున్నదనడం అక్షరాలా వాస్తవం!

నల్లపరెడ్డివర్గంలో ఒక్క శ్రీనివాసులురెడ్డిని మినహాయిస్తే, తక్కిన అందరూ కొత్తపార్టీలో చేరాలనే ధోరణిలోనేవున్నారట. గూడూరు డివిజన్‌లోని వారి అనుయాయులందరూ హైదరాబాదుకుపోయి, శ్రీనివాసులురెడ్డిమీద ఒత్తిడి కూడా తెచ్చారట. కాని ఇప్పుడు చేరితే మంత్రిత్వం రానందువల్ల పార్టీనుండి పోయాడనే అపవాదు వస్తుందనే భయంతో శ్రీనివాసులురెడ్డి ఆ ఆలోచనకు స్వస్తి చెప్పించారట. ముస్ముందు పరిణామాలు ఏవిధంగా వుండబోతాయోమరి!

కోవూరు సమితి అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఎల్లసిరి మోహనరావు, కోవూరు శ్రీరంగారెడ్డిగారలుకూడా కొత్తపార్టీలో చేరారంటున్నారు. ధృవీకరణకు తరవు లేదు. ఇది నిజమైతే ఏమసూచిస్తుంది?

ఇందిరాకాంగ్రెస్ తలుపులు బంద్ అయినందువల్లనే ఈ వలస అని మా అభిప్రాయం. జిల్లాలో ఈవలసను నిలపగలిగినవాడు జనార్దన రెడ్డి ఒక్కడే. ఆయన ఏమిచేస్తాడో చూడాలి!

——

## మధ్యంతర ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

16, 17 తేదుల్లో కాంగ్రెస్ సంఘాలు నిర్మింపబడతాయని, విస్తరణ అనేది వుంటే ఆ తర్వాతని అంటున్నారు.

. . .

నమ్మడానికి వీలులేని వదంతి ఒకటి వ్యాప్తిలో వుంది, రాష్ట్రంలోని లోక్‌దళ్ పార్టీ పార్టీగా రద్దయి, ఎన్టీఆర్ పార్టీలో చేరవచ్చుననేదే ఆ వదంతి.

రాజకీయాలలో దేనినీ అసంభవమని చెప్పలేముగదా!

——

## నమీబియా

(2 వ పేజీ తరువాయి)

బోతా కొన్ని అంశాలలో జాతివివక్షతను తొలగించేచర్యలకు దిగినాడు. వెంటనే విరోధివర్గాల ఆర్భాటం అపరిమితమై పోయింది. బోతా వెనకడుగు వేశాడు. కనీసం ఇక ముందడుగు ఆరంగాన వేయడానికి సాహసించలేదు. ఇప్పుడు నటాల్‌లో వచ్చిన ఆందోళన బోతా తల పెట్టింది. దుశ్చర్య కాదని రుజువవుతున్నది. బోతా ప్రయత్నం కొనసాగివుంటే దక్షిణాఫ్రికాకు వ్యావహారికంగా నల్లవారితో కొంతవరకు మంచిసంబంధం ఏర్పడివుండేది, ప్రపంచానప్రతిష్ఠకలిగేది.

బహుశా, ఇప్పుడాపని నటాల్ ద్వారా కావలసివున్నదేమో! జులుజాతి నల్లవారు ఈ రాష్ట్రంలో అధికంగావున్నారు. వీరి శ్రమపై ఆధారపడి పెద్ద పంచదార పరిశ్రమ నడుస్తున్నది. ఆ పరిశ్రమ విలువ 600 మిలియన్ల డాలర్లు (300 కోట్ల రూపాయలు). అందువలన నటాల్ రాష్ట్ర జీవనంలో కొనసాగే అధికారాలన్నింటిలో జులువారికి భాగస్వామ్యం కల్పిస్తే మంచిదని అనుకున్నారు. 47 మంది ఆదరణీయులతో ఒక కమిషన్ దీనివిషయమై విచారించి కొన్నిశిఫారసులు చేసింది.

జులు జాతివారికి కేటాయింపుగా ఒక స్వంత స్వపరిపాలనగల ప్రాంతాన్ని ఒక ప్రభుత్వ మండలంగా నిర్మించి, దానికి క్వా - జులు విభాగం అని నామకరణం చేద్దామని ద. ఆఫ్రికా కేంద్ర ప్రభుత్వం నిశ్చయించింది. కాని, జులుజాతిముఖ్యులు నటాల్‌లోనే భాగస్వామ్యం మంచిదని భావించి, కేంద్ర ప్రభుత్వ పథకానికి 'ఒక సలాం' అన్నారు. నటాల్‌లోని తెల్లవారిలో చాలామంది ఆ వైఖరిని ప్రశంసించారు.

నటాల్ కమిషన్ నివేదికద్వారా మరి కొన్ని ముఖ్యాంశాలు తెలియవచ్చినవి: 1) నటాల్‌లో, ఆ మట్టుప్రశ్నలా వున్న 2,600 మంది నల్లవారిని సూక్ష్మంగా కమిషన్ సభ్యులు ప్రశ్నించగా, 99శాతం బాత్యహంకారం సవరింపు కాకపోతే త్వరలోనే విప్లవం తప్పదన్నారు.

ఆ నివేదికను చదివి, ఉలిక్కిపడి, ద-ఆఫ్రికా ముఖ్యుడు బోతా 'అమ్మయ్యా! ఇంతపనా, ఇదయ్యేదికాదు' అన్నాడట.

——

## పంచాంగం

### అశ్వనికార్తె

82 ఏప్రెల్ 13 తేదీ రాత్రి మకర జలరాశిలో ప్రవేశం.

### ముహూర్తములు

ఏప్రెల్ 4, 17, 18 తేదీలు ముహూర్తములు.

### ఏప్రెల్ తిథులు

| | | | | |
|---|---|---|---|---|
| 10 | శని | విదియ | సా. | 4-14 గం. |
| 11 | ఆది | తదియ | సా. | 5-42 గం. |
| 12 | సోమ | చవితి | రా. | 7-28 గం. |
| 13 | మంగళ | పంచమి | రా. | 7-28 గం. |
| 14 | బుధ | షష్ఠి | రా. | 11-35 గం. |
| 15 | గురు | సప్తమి | రా. | 1-38 గం. |
| 16 | శుక్ర | అష్టమి | రా. | 3-13 గం. |

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

——

ఈ ఆనంద సమయంలో అందరికి అభివందనాలు

అద్భుతమైన ఆంధ్ర భోజనంతో
బెంగుళూరీయులకు విందుచేసే
హోటల్ నవయుగ
భోజన సేవలో సంవత్సరం పూర్తిచేసుకున్నది.

ఈ తొలి వార్షికోత్సవ శుభ వేళ

మాకు సహకార మందించిన శ్రేయోభిలాషులకు
ఖాతాదార్లకు మా కృతజ్ఞతాభివందనాలు!
రానున్న సంవత్సరాలలోనూ ఇదే అభిమానం
అందగలదని ఆకాంక్షిస్తున్నాము.

హోటల్ నవయుగ
శాకాహార - మాంసాహార భోజనశాల
అపర్ణ థియేటర్ కాంప్లెక్స్,
సుబేదార్‌సత్రంరోడ్, కె. జి. సర్కిల్,
బెంగుళూరు-560 009.



నెల్లూరు మూలాపేటలో వేంచేసియుండు

# శ్రీవేణుగోపాలస్వామివారి బ్రహ్మోత్సవములు

## 3-4-82 నుండి 14-4-82 వరకు

సేవార్థులు విచ్చేసి స్వామివారి దర్శనము చేసుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించి శ్రీ వారి కృపకు పాత్రులు కాగోరుచున్నాము.

\- కార్యక్రమములు -

| తేది | వారము | ఉదయం | (పేట ఉత్సవములు) ఉభయకర్తలు | రాత్రి | ఉభయకర్తలు |
|---|---|---|---|---|---|
| 9-4-82 | శుక్రవారం | కళ్యాణము | | కళ్యాణము సా॥ గం॥ 6-00 ఏనుగు సా॥ 9 (పేటఉత్సవం) | లేట్ శ్రీ నూరా వెంకటరెడ్డిగారి దానసత్రం ప్రకారం. |
| 10-4-82 | శనివారం | రథము | లేట్ నూకల సీతమ్మగారి వీలునామా ప్రకారం శ్రీ పేటేటి సుబ్బరాయులు శ్రేష్టిగారు చిన్నబజారు నెల్లూరు | | |
| 11-4-82 | ఆదివారం | వెన్నెతాళి ఉత్సవం | కీర్తిశేషులు వేదం పద్మనాభయ్యగారి భార్య శ్రీమతి శేషమ్మగారు C/o శ్రీ వేదం చలపతిరావుగారు ACTO | గుర్రం (పేట ఉత్సవము) | కీర్తిశేషులు శ్రీ పులుగోటి పెంచలురెడ్డిగారి జ్ఞాపకార్థం భార్య శేషమ్మగారు అధ్యక్షంవారివీధి నెల్లూరు. |
| 12-4-82 | సోమవారం | తీర్థవాది | శ్రీ యం. ఆదినారాయణమూర్తిగారు వాసు బుక్ డిపో, ట్రంక్ రోడ్ నెల్లూరు | పొన్నవాహనము నెల్లూరు ఉత్సవం | కీర్తిశేషులు శ్రీ మజ్జిగ శీతారామిరెడ్డి, సుబ్బమ్మవారి కుమారుడు లేట్ శ్రీ దశరథరామిరెడ్డిగారి జ్ఞాపకార్థం కుమారులు శ్రీమజ్జిగ మల్లికార్జునరెడ్డి, చంద్రమౌళిరెడ్డిగారు (ట్రస్టి) కాపువీధి, నెల్లూరు. |
| 13-4-82 | మంగళవారం | | | అవరోహణం (చప్పరం) | శ్రీ సన్నపరెడ్డి వెంకటరెడ్డిగారు సిటీమెడికల్‌స్టోర్సు ట్రంకురోడ్డు, నెల్లూరు. |
| 14-4-82 | బుధవారం | వడాయతు ఉత్సవం | దేవస్థానం. | | |

\- సంగీత కార్యక్రమములు -

9-4-82 శుక్రవారం సా॥ గం. 7 నుండి గం. 8-30 వరకు 'వీణాకచ్చేరి' కుమారి లక్ష్మీ పద్మావతి నెల్లూరువారిచే

10-4-82 శనివారం సా. గం. 7 నుండి గం. 8-30 వరకు 'గాత్రకచ్చేరి' శ్రీ జె. వి. ఎస్. ఆర్. ఎస్. ప్రసాద్ ఎం. కాం., లెక్చరర్, వి. ఆర్. కాలేజి, నెల్లూరు వారిచే

సాయంత్రము 8-30 గంటల నుండి 'వేణుగానకచ్చేరి' శ్రీ ఎన్. రమణి శిష్యులైన మాస్టర్ ఆర్. త్యాగరాజన్, మరియు మాస్టర్ ఆర్. రంగరాజన్, మద్రాసువారిచే

11-4-82 ఆదివారం సాయంత్రం 7-30 గంటలనుండి 'ఎలక్ట్రిక్ గిటార్ కచ్చేరి' మాస్టర్ సుకుమార్ ప్రసాద్, మద్రాసువారిచే కర్ణాటక సంగీతం ఎలక్ట్రిక్ గిటారు మీద, వయొలిన్: కుమారి ప్రియ, మద్రాసు, మృదంగం: శ్రీ యం. వి. ఉదయశంకర్, మద్రాసు. ఘటం: మాస్టర్ ప్రకాష్, మద్రాసు,

12-4-82 సోమవారం సా. 7 గం. నుండి గం. 9 వరకు 'వీణాకచ్చేరి' కుమారి కె. పద్మావతి, నెల్లూరువారిచే

12-4-82 రాత్రి 9 గంటలనుండి 'హరికథా కాలక్షేపము' మన హరికథా సంప్రదాయమును ఇతర దేశములలో చాటిన ప్రథమ ఖండాంతర హరికథా ప్రచారక, రాష్ట్రపతి సన్మాన గ్రహీత శ్రీ పీరగంధం వెంకట సుబ్బారావు భాగవతార్ (మారీస్‌పేట, తెనాలి) గారిచే మహాకవి కాళిదాసు హరికథా కాలక్షేపము.

13-4-82 మంగళవారం సా. గం· 7 నుండి గం. 9 వరకు 'హరికథా కాలక్షేపము' తెనాలి వాస్తవ్యురాలు శ్రీమతి పోలాసు సర్వసతీ భాగవతారిణిగారిచే 'నలదమయంతి' హరికథాకాలక్షేపము

రాత్రి 9 గంటలనుండి హరికథాకాలక్షేపము తెనాలి మారీస్‌పేట వాస్తవ్యురాలు గానకోకిల, హరికథా బాలభారతి, కథాగాన కళాభారతి హావ భావ హాస్య నటనా శిరోమణి, ఆలిండియా రేడియో కథకురాలు శ్రీమతి చిన్నకోట (గణపవరపు) రామకుమారి భాగవతారిణిగారిచే.

14-4-82 బుధవారం రాత్రి 8 గంటలనుండి రసమంజరి ఆర్ట్సు, మూలాపేట, నెల్లూరువారిచే నాటికలు.

మేనేజరు
యం. నరసింహారెడ్డి

భవదీయులు,
**శ్రీ వేణుగోపాలస్వామివారి దేవస్థానధర్మకర్తలు.**

ఆనం వెంకటరెడ్డి మేనేజింగ్ ట్రస్టీ,
తుమ్మల సుబ్బారెడ్డి,
ఆనం చంద్రశేఖరరెడ్డి,
మన్నెం లక్ష్మీనాథ్‌రెడ్డి,
మజ్జిగ చంద్రమౌళిరెడ్డి.

**కావలెను**

అనుభవమున్న, మరుకైన సేల్స్ మెన్ కావలయును
వివరములకు
బాక్స్ నెం :318
జమీన్‌రైతు - నెల్లూరు



నెల్లూరు ప్రిII డిII ముII కోర్టులో
O. S. No.653/81
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నెల్లూరుటౌన్
-వాది

T. Polaiah & others.
Notice to D 1 & D 3.
D 1. Tupakula Polaiah S/o Subbaiah.
D 3. Thiruveedhi Ramaiah S/o Venkaiah
Defendants reside at Girijana Colony, Chandramouli Nagar, Nellore
-ప్రతివాదులు

ఇందుమూలముగా మీకు తెలియ జేయడమేమనగా పై నెంబరు వాదికి రావలసినబాకీమొత్తము రూ.1325-56 పైనలు రాబట్టుకొనేనిమిత్తమై మీ మీద దావా వేసియున్నారు. సదరు దావా నోటీసు నిమిత్తమై 20-4-82 తేదికి వాయిదా వేయబడి వున్నది. సదరు 20-4-82 తేదీన మీరు పై కోర్టులో ఉదయం 10 గంటలకు హాజరై అక్షేపణలు ఉన్నయెడల స్వయముగ గానీ, వకీలు ద్వారాగానీ తెలుపుకొనవచ్చును. లేనియెడల సదరుకేసు మీ పరోక్షముగ తీర్మానించబడును.

—యం. గోపాలాచారి,
వాది అడ్వకేటు.



**భూములు యిల్లు విక్రయ ప్రకటన**

నా స్వాధీన హక్కు అనుభవములో వున్న షెడ్యూలు దాఖలాయిల్లు భూములు విక్రయించబడును. వలయువారు దిగువ అడ్రసులో సంప్రదించవలెను.

– షెడ్యూలు –

నెల్లూరు తాలూకా పెదచెరువు గ్రామంలో పట్టా నెం. 24, సర్వే నెం. 258 ఎ లో 0.73. పట్టా నెం. 92, సర్వే నెం. 250లో 0.27 గల ఒక యకరము మాగాణి సదరు గ్రామంలో గూడూరు పిచ్చిరెడ్డి వగైరాల తాలూకా కోర్టు బహిరంగ యాలములో కొనుగోలు చేయబడిన్న అసెస్‌మెంటు నెం. 10 గల 12 అంకణముల పూరియిల్లు మరియు ఒక యకరము మెట్ట భూమి.

పైడా సుశీలాదేవి
8/10 అనకట్టరోడ్డు
ఫోను:- 3102 నెల్లూరు - 1



నెల్లూరు అII డిII ముII కోర్టులో
O. S. 1080 of 81
సిండికేటు బ్యాంక్, బృందావనం, నెల్లూరు
-వాది

1. గన్ని రామచంద్రయ్య వగైరాలు
-ప్రతివాదులు

2. వ ప్రతివాది, యనమల్లి కోదండరామిరెడ్డిగార్కి.

వాది మీమీద దావా వేసినందుకు మీకు అక్షేపణ ఉన్నయెడల 1-5-82 తేదీ పగలు 10 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకొనవలయును. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

—వి. వీరముదారెడ్డి
వాది అడ్వకేటు.


# దాసరి ఐదు సూత్రాలు

ఆల్ ఇండియా ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్‌వారు 1982 కి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. దాసరి నారాయణరావు అధ్యక్షుడు. ఉపాధ్యక్షులు ఎం. నాగేశ్వరరావు, ఆంతికాడ్ మణి; కార్యదర్శి, ఎం. భీమేశ్వరరావు, సంయుక్త కార్యదర్శులు ఎం. గోపాలకృష్ణ, పి.వి. ఆనందన్, వజీర్ బంసల్, ఎం. కె. మూర్తి, కోశాధికారి మోహన్ గాంధీ రామన్. కార్యవర్గ నిర్వాహక వర్గంలో మరి పన్నెండుమంది సభ్యులు వున్నారు.

ఏకగ్రీవంగా ఎన్నికైన వారికి పత్రికేయులకు పరిచయం చేసేందుకు మార్చి 21 తేదీ సాయంకాలం పామ్‌గ్రోవ్ హోటల్లో సమావేశాన్ని ఏర్పాటుచేశారు. "సిఫ్టా" అధ్యక్షుడు దాసరి నారాయణరావు ప్రసంగించారు.

ఇదివరకటికన్నా యిప్పుడు నిర్మాతలు, సాంకేతికనిపుణులు, నటీనటులమధ్య సదవగాహన, ఐకమత్యం వుండవలసిన అవసరం ఎంతయినా వుంది అని; కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫిలిం పారిశ్రామికుల సంక్షేమానికి అనువైన చట్టాలను చేసి ఆదుకోవలసివుందని దాసరి అన్నారు.

"దీనికిగాను సినిమాను ఒక పరిశ్రమగా గుర్తించి, బ్యాంకులు ఋణాలను మంజూరుచేసేట్లుగా చేయాలి. దర్శకులను 'ప్రయారిటి సెక్టార్' లో చేర్చి, ఉపాధి కల్పించడమేగాక, యితరులకు కూడా పనికల్పించేట్లు చూడాలి. ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్, ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యాలను సినిమావారికికూడా కల్గించాలి. సినిమాజీవులవృత్తి శాశ్వతం


కొలను
బ్రహ్మానందరావు


కాదుకాబట్టి, వారు కొద్ది సంవత్సరాలే వెలుగులో వుంటారు కాబట్టి, ఇన్‌కం టాక్స్‌ను ప్రత్యేకతరహాగాపరిగణించాలి. అవార్డుపొందిన చిత్రాలకిచ్చే సబ్సిడీ ఆ చిత్రనిర్మాణ వ్యయానికి సరిపోయేట్లుగా వుంటే మళ్ళీ క్రొత్త చిత్రాన్ని ఆరంభించే అవకాశం వుంటుంది.

"వీటన్నిటి సాధనకు ఫిలిం పరిశ్రమ యావత్తు ఏకకంఠంతో ఎలుగెత్తాలి. అప్పుడే ప్రభుత్వం ముందుకువస్తుంది.

"ఈ సినిమాపరిశ్రమలో ఏ ఒక్క టెక్నీషియనూ బాధ్యతారహితంగా ప్రవర్తించరు. ఎందుకంటే అతను కేవలం సినిమారంగాన్నే నమ్ముకున్నాడు కాబట్టి! ఏ కొద్దిమంది నిర్మాతలో సినిమాతోపాటు వేరేపరిశ్రమలనుకూడా నడుపుతున్నారని కోరితే. అది వేరే విషయం.

"కొంతమంది స్వార్థపరులునోస్పే మాటల్ని నమ్మవద్దని ముఖ్యంగా నిర్మాతలను కోరుతున్నాను. ముఖ్యంగా ఏవైనా సమస్యలు ఉత్పన్నమైతే, వాటిని అందరమూ కూర్చుని చర్చించి పరిష్కరించుకుందాం.

"ఈ సందర్భంగా "సిఫ్టా"కు ఒక పంచసూత్ర ప్రణాళికను నేను యిస్తున్నాను.

"ఒకటి: అసోసియేషన్‌కుస్వంతభవన నిర్మాణం. రెండు: ఈ అసోసియేషన్‌లోని ప్రతి అసిస్టెంటు డైరెక్టరుకు ఒక యిల్లుగాని ఒక ప్లాటుగానివుండాలి. దీనికి స్థలసేకరణ జరుగుతోంది. తమిళనాడు హౌసింగుబోర్డుతో సంప్రదింపులు జరుగుతున్నాయి. రాజారాం ఫిలిం డైరెక్టర్స్ కాలనీదగ్గరగాని, అన్నానగర్‌లోగాని స్థలాన్ని సేకరిస్తాం. మూడు: "సిఫ్టా" ఫిలిం కోఆపరేటివ్‌స్థాపన. ఈ కోఆపరే

—కొరవ 7 వ పేజీలో

# ప్రశ్నలు-జవాబులు

డి. శ్రీనివాసచౌదరి ఉప్పలూరు

చిత్రసీమలో నెల్లూరీయులెవరున్నారు?

• ఎంతని చెప్పేది? నిర్మాతలు, దర్శకులు, నటీనటులు, సాంకేతిక నిపుణులెందరో ఉన్నారు.

ప్రశ్నలు
ఈ క్రింది చిరునామాకు పంపండి—
Kolanu Bramhananda Rao
20, Doraiswami Gramani Street,
MADRAS - 600026

ఎన్. నరేంద్రరెడ్డి నెల్లూరు

కరాటే మణిగారి అడ్రసు? ఆయనకు తెలుగు వచ్చునా?

• స్పర్‌టాంక్ రోడ్, ఎగ్మోర్.

—కొరవ 7 వ పేజీలో




